

# బాధ్యత

ఎ. వేణుగోపాలరెడ్డి

"అబ్బాయి ఎటుబోయాడు సుబ్బరామయ్యా?"

గుడ్డలంగట్లోకి అడుగెడుతూనే, గల్లాపెట్టె ముందరిసీటు ఖాళీగా ఉండటంచూసి కంగారుగా అడిగాడు, అంగటి స్వంతదారు కోటిలింగం శెట్టి, లెక్కల గుమాస్తా సుబ్బరామయ్య నుద్దేశించి.

శెట్టిని చూడటంతోటే సీట్లోంచి లేచి నిల బడి ముక్కు చివర కూర్చొనున్న కళ్ళద్దాలను పైకి సవరించుకుని, నమ్రత ఉట్టిపడేలా 'అబ్బాయి గారు యిప్పుడే వో పావుగంట ముందు మ్యాటినీ సినిమా కెళ్ళాలని వెళ్ళారండి. మీ రొచ్చేదాకా అంగడి చూసుకుంటూండమని చెప్పి తాళం చెవి నా చేతికిచ్చి వెళ్ళారు." అంటూ తన ఖద్దరు చొక్కా జేబులోంచి గల్లాపెట్టె తాళంచెవి తీసి అతనిచేతి కిచ్చిడు సుబ్బరామయ్య.

శెట్టి గల్లాపెట్టె ముందర కూర్చుని, పాలో చనగా వీధిలోకి చూస్తూ "వీడితో ఎల్లా వేగడ మబ్బా. మరీ హద్దుమీరి పోతున్నాడే ఒక్క గంట సేపు యిక్కడ కూర్చోరా భోజనంచేసి వస్తానని వచ్చేలోపల ఏదో రాచకార్యం ముంచుకు పోయి నట్టు సినిమాకు ఉడాయిస్తాడా? .... సుబ్బ రామయ్యా .... వా డొక్కడే వెళ్ళాడా లేక వాడితో గూడ యింకెవరన్నా" వాక్యం పూర్తిచేయక మునుపే సుబ్బరామయ్య అందుకుని "రాజశేఖరంగా రబ్బాయి శివరాంతో కలిసి వెళ్ళాడండి" అని జవాబిచ్చాడు.

శెట్టి వెంటనే వెటకారంగా కనుబొమ లేగరేసి "ఆ అదీ, అనుకున్నా. ఆ శివరాంగాడికి అసలు పనీపాటా లేదు. వాడు తిరిగేది చాలక వీడి గూడ చెడిపేస్తున్నాడు" అని అన్నాడు.

అంగడంతా గుడ్డలు కొనడానికి కొచ్చిన జనంతో సందడిగా ఉంది. శెట్టి యాంత్రికంగా ఖాతా దార్లు అందిస్తున్న డబ్బు పుచ్చుకుని బిల్లు చూసి వాళ్ళకు చిల్లర యిస్తున్నాడే గాని అతని మన స్సంతా కొడుకు నిర్లక్ష్యానికీ, అశ్రద్ధకూ చింతా క్రాంతమై పోయింది. "ఎలా వాడిని దారికి తీసుకురావడమా" అనే ఆలోచనతో అతని మనసు సతమతమయిపోతోంది. వాడిలా ప్రవర్తించటానికి తనూ, తన భార్యా కూడా చాలవరకు కారకులే. వచ్చిన చిక్కల్లా ఏమిటంటే రామానందం అత నికి లేకలేక ఏళ్ళతరబడి దిక్కుమాలిన వ్రతాలూ, నోములూ చేసి అడ్డమొచ్చిన దేవుళ్ళకూ, దేవతలకూ మొక్కగా కలిగినవాడు. అందువల్ల చిన్నప్పట్నించీ వాడికి అమ్మా, నాన్నా దగ్గర్నించేగాక చిన్నాన్న పెదనాన్నల దగ్గర్నించి కూడ గారాబానికి కొదవేలేదు. వాడు చిన్నప్పుడు ఎంత అల్లరిచేస్తే అంతకు రెట్టింపు మురిపెం కురిపించేవాళ్ళు శెట్టి దంపతులు. అందువల్ల యిప్పటికీ యింట్లో వాడు 'ఆడింది ఆట, పాడింది పాట'గా సాగిపోతోంది. ఇక రామానందం చదువు విషయంలో "చదివినోడికన్నా ..... మేలు" అనే సామెత నిజమేనని ఋజువు చేయబోయాడు. వాడు చదివే తరగతి సంఖ్యకన్నా, వాడి వయస్సు త్వరగా పెరగడంతో "ఆ. మనబోటి వ్యాపా రస్థులకు ఎందుకొట్టే పెద్ద చదువు. చదివింది చాలు నాయనా" అని శెట్టి తృప్తిపడి రామా నందానికి చదువనే బాధ కాస్త తొలగించేశాడు— యిక వాడికి తన అంగటి వ్యవహారం అప్పజెప్పుదా మనే అభిప్రాయంతో కానీ అది ఫలిస్తేగా! రామానందానికి అస్తమానూ అడ్డదిడ్డాలు తిరగడ మన్నా, పేకాట ఆడడమన్నా ఎవరికీ లేనంత వోపిక. అదే ఓ గంటసేపు కుదురుగా అంగట్లో క్యాషియరు సీట్లో కూర్చోమంటే వల్ల మాలిన చికాకూ, బద్ధకమూనూ.

శెట్టికి వాడి తరహా నచ్చలా. ఇక లాభం లేదని అతను కుమారుడిమీద మనస్సు కాస్త కఠిన పరుచుకుని ఏదన్నా కోపంగా మాట్లాడబోతే అతని భార్యకు వాడిమీది చనువు కాస్త తటాలున అడ్డుపడుతూంటుంది అసలామె వాడిమీద ఈగ నైనా వాలనిస్తేగా! "చాల్లెండి మీరు మరీ. వాడిమీద వేళాపాళా లేకుండ రుసరుసలాడుతుం టారు. వాడికి మహా ఎన్నేళ్ళొచ్చాయని. మీలాగ యిప్పట్నుంచే అంగట్లో పడుండమంటారు. మనకు కొడుకన్నా, కూతురన్నా వాడొక్కడే నాయె" అని వాడిని వెనకేసు కొస్తుంది శెట్టి భార్య ముత్యాలు. రామానందం, తల్లి ఆసరా చూసుకుని మరీ పెంకి ఘటమై పోతున్నాడు. తను ఎలా వేలం అంగటితో మొదలెట్టి దాదాపు పదమూడేళ్ళు అష్టకష్టాలూ పడి దీక్షతో యిప్పుడు తన అంగడిని ఆ బజారులో చెప్పుకో దగ్గంత పెద్దదిగా చేసింది, గుర్తించలేక పోతు న్నారే తన భార్యా కొడుకూ అని అప్పుడప్పుడు వాపోతూంటాడు శెట్టి. నయానా, భయానా చెప్పి చూశాడు కొడుక్కి వ్యాపారం అంటే ఏమిటో. "వ్యాపారం అంటే లాటరీలాంటిదిరా నాయనా. ఎల్లకాలం పచ్చగా సాగిపోతుం దనుకోటానికి వీల్లేదు. అంచేత కాస్త మెలకువతో కనిపెట్టుకో నుండక పోతే ఎప్పుడు నట్టేట మునుగుతామో చెప్పలేం" అని వాడికి శతవిధాల చెప్పి చూశాడు. ఆ చెప్పినంత సేపూ మారు పలక్కుండా బుద్ధిగా వింటాడు రామానందం. రెండు మూడు రోజులు శ్రద్ధగా అంగటి వ్యవహారాలు చూసుకుంటాడు గూడ. కానీ మళ్లీ "వా దారి వాదే" అనే తీరుకు వచ్చేస్తాడు. శెట్టి యిక విధిలేక కొన్నిసార్లు వాడి కింకా "కుర్ర తనంగదా" అని తనే సమాధాన పరుచుకుంటాడు. మరికొన్నిసార్లు "ఇంకా కొన్నాళ్ళు పోతే ఆ తిరగడం, సినిమాలూ, పేకాటలూ—వీటిమీద మోజు కాస్త సన్నగిల్లితే యిక దారికిరాక ఏంచేస్తాడులే' అని ఆశిస్తాడు!

—36 వ పేజీచూడండి

**బొంబాయి ఆంధ్ర మహాసభ పోటీలో బహుమతి పొందిన కథ**

ఇంతలో అంగట్లోకి అడుగుపెట్టిన సీతారామయ్య పంతులు శెట్టి మొహం చూసి ఏదో దిగులుతో బాధపడుతున్నాడని యిట్టే పసిగట్టేసి "ఏమిటి శెట్టిగారేదో పెద్ద ఆలోచనలో మునిగి పోయినట్టున్నారు" అన్నాడు పరోక్షంలో మాట్లాడుతున్నట్లు వ్యంగ్యంగా.

శెట్టి వెంటనే ఆలోచనల్లోంచి తేరుకుని "ఎవరూ. పంతులుగారా. ఏం ఈమధ్య తమ దర్శనం దొరకడమే కరువైపోయింది. ఊళ్లో

## బాధ్యత

20-వ పేజీ తరువాయి

లేరా ఈమధ్య" అని పలకరించాడతన్ని.

సీతారామయ్య పంతులు శెట్టికి చిరకాల మిత్రుడు—అంటే తను వేలం అంగడి పెట్టుకుని అవస్థ పడుతూండిన రోజుల్నించీ అతనితో స్నేహం. శెట్టి దృష్టిలో పంతులు ఈపాటికి ఏదో హైకోర్టులో జడ్జి పని వెలగబెడ్తూండాల్సినంత మేధావంతుడు. ఏదో అతని గీత తిరంగా లేక, కాలం కలిసిరాక, యింకా తాలూకాఫీసులో గుమాస్తాగా తగలడుతున్నాడని శెట్టి అభిప్రాయం. అందువల్ల శెట్టికి పంతులంటే చాల గౌరవం. సాధారణంగా తన వ్యాపార విషయాల్లోనే కాక తన కుటుంబ విషయాల్లో గూడ పంతులుతో సలహాపడుతూంటాడు. అతను.

" ఊళ్లో లేకేం. తాసీల్దారు కేంపునించి




తెలివిగా కొనండి — మూడిస్ కిరణ్ కొనండి

అనేక మంది జనులు తమకు వాడుకలో నున్న గుర్తు గల టీ బదులు మూడిస్ కిరణ్ టీ ని ప్రీతిగా వాడుచున్నారు. ఎందుకనగా, మూడిస్ అనే పేరు మిక్కిలి శ్రేష్ఠతకు, శుద్ధత గ్యారంటీకి, ప్రసిద్ధి. మంచి టీ ఎక్కువ ఖరీదుంటుంది అనే విషయం పట్టి భ్రమ అని ఋజువుపరచింది మూడిస్ కిరణ్, చిన్న కుటుంబంకోసం — ప్రత్యేక చిన్న సైజు ప్యాకెట్లలో అమ్మబడుచున్న — మూడిస్ కిరణ్ టీ అన్నింటిలో చాలా తక్కువ ఖర్చు గలది. చెమ్మ-విరోధక పోలిథీన్ పంచులో సీలుచేయబడిన మూడిస్ కిరణ్ టుడల్లా అప్పుడే ఫేక్టరీ నుంచి తయారై వచ్చినట్లు తాజాగా నిలువుంటుంది. చెమ్మరహితం. సుగంధ భరితం. ప్యాకెట్ మీద ప్రసిద్ధ మూడిస్ పేరు చూడండి.

మూడిస్ టీలో రుచిని గమనించండి!

ది బాంబె బర్మా ట్రేడింగ్ కార్పొరేషన్ లిమిటెడ్,

9-వల్లాస్ స్ట్రీట్ - బొంబాయి-1 . 1-6, సెకండ్ లైన్ బీచ్, మద్రాస్-1 . కాల్వెట్ రోడ్, కొచ్చిన్ - 1

కాలక్షేపం చేయాలని సరదా కలిగుంటుంది.... ఎప్పుడు తిరిగొస్తాడేమిటి ?''

''ఏమో, ఇరవై రోజుల్లో వచ్చేస్తామని వెయ్యి రూపాయలు పట్టుకెళ్లాడు. నెల దాటింది యింత వరకు ఎప్పుడొచ్చే సంగతి అంతులేదు. పైగా, మొన్న ఓ ఐదొందలు అర్జంటుగా టెలిగ్రావ్ మనియార్డరుద్వారా పంపమని ఉత్తరం వ్రాశాడు. ఏదో కేమెరా కొనాలట.''— శెట్టి చికాకుగా వీధి లోకి చూస్తూ చెప్తున్నాడు.

'' ఊఁ....!''అని అంతకన్నా యింకేమీ అనలేక

# బాధ్యత

వూరుకున్నాడు పంతులు, శెట్టి కోపంచూసి.

''అసలెందుకండీ, ఈ వూళ్లు తిరగడాలు— వృధాగా డబ్బులు తగలెయ్యడంతప్ప. ఇదంతా యిప్పుడే ఎందుకురా. బెంగుళూరు అవీ చూడటా నికి యిక రోజులేలేవా' అంటే పంతంపట్టి అన్నం తినటం మానేశాడు ఆ పూటవాడు. ఇక వాళ్లమ్మ వాడి తరపున సాధించింది. సరే ఎలాగన్నా ఏడవమని పొమ్మన్నా. ఏం చేయమంటారు అంతకన్నా.''

అని తన నిస్సహాయతను చెప్పుకున్నాడు శెట్టి.

''సరేలే. పసితనంగదా, ఈ కాలపు కుర్రా ళ్లకు పెళ్లిగావటంతోటే కొన్నాళ్లపాటు భార్యతో పట్నాల్లో ఏకాంతంగా గడపాలన్నా కోరిక ఉండ టం సహజమేగా.'' అని రామానందం తరపున వాదించ బోయాడు పంతులు.

''అయితే మనం పెళ్లి చేసుకున్నప్పుడు యిలాగే భార్యతో షికార్లు కొట్టామా చెప్పండి. అంతా వెకిలిచేష్టలుగాఁపోతే'' శెట్టి మండి పడ్డాడు.

''ఆ రోజుల్ని ఈ రోజులతో పోలిస్తే ఎలాగ. నానాటికీ నాగరికత పెరుగుతోందాయె, అయినా ఈ ముచ్చటా మోజు యింకా కొంత కాలమేగా, అదీ తీరిపోయాక చచ్చినట్టు మనదారికిరాక యింకేంచేస్తాడు.'' అని శెట్టిని ఓదార్చబోయాడు పంతులు.

''ఏమో నాకేం నమ్మకంలేదు. లేకపోతే పెళ్ల య్యాక కాస్త బాధ్యత తెలిసి గుణంగా నడుచు కుంటాడని మనం అనుకోవడమేమిటి, వాడిలా పైలా పచ్చీసుగా డబ్బులెగరేసూ వూళ్ళు ిరగడ మేమిఁ ? ఇదిజాలక కేమెరా కొనడాని ర్జం టుగా బ్బులు గావాలి. రేపు ఇంకో ే రన కొనా లని ఓ వెయ్యి పంపమంటాడేమో క్కడేదో బ్బుల ాసులు బోసున్నట్టు'' అ ి ి న క్కను వెళ్లగ్రక్కాడు.

''ఏం భయపడకు. వాడికిక ఒకరుచెప్పి భం ేదు శెట్టి. తనంతట తనే తెలుసుకొని దారికి స్తాడులే. ఇంకొంతకాలం ఓపిక పట్టూ'' అని శెట్టికి ఉపశమన వాక్యాలు చెప్పి అక్కడనించి ల్లిగా జారుకున్నాడు పంతులు.

* * *

రామానందం, భార్యాసమేతుడై నెలాపది హేను రోజులు మైసూరు, బెంగుళూరు, మద్రా సంతా తిరిగి యిల్లు చేరుకున్నాడు. శెట్టి కోపం వల్ల కొడుకునుగాని కోడల్నిగాని పలకరించలేదు. అయినా రామానందం తను తీసిన ఫోటోల ఆల్బమ్ తీసుకొచ్చి శెట్టికి చూపించబోయాడు, గాని శెట్టి ''అవన్నీ మీ అమ్మకు చూపించు చాలు'' అని ుక్తసరిగా చెప్పి ముఖం అటువేపు త్రిప్పుకున్నాడు. ని రామానందం అందుకు చిన్నబుచ్చుకోలేదు. నాన్న ఏదో వ్యాపార విషయంమీద బెంగతో ్నాడు గాబోలు'' అనుకుని వెళ్లిపోయాడు.

శెట్టి అప్పట్నించి కొడుకుతో మాట్లాడ్డం దాపు మానేశాడు. తను బెట్టుసరిగా ఉంటేనన్నా కొన్త పశ్చాత్తాపపడి దారికి వస్తా డేమోనని అతని ఆశ! తనేదైనా రామానందంతో చెప్పాల్సివస్తే, ఆ మాటలు భార్యద్వారా చెప్పించే వాడు. అయినా రామానందం ప్రవర్తనలో చెప్పుకోదగ్గ మార్పు ఏమీ రాలా. ఇన్నాళ్లు బయట షికార్లు కొట్టాండేవాడు యిప్పుడు అస్తమానం యింటిదగ్గరే తిష్టవేసి భార్యామణితో కబుర్లాడుతూంటాడు. అయితే సినిమాల పిచ్చి ాత్రం వదులుకోలేదు. కొత్త సినిమా అంటూ దైనా వచ్చిందంటే చాలు, ఆరోజే సతీసమే తుడై ఆ సినిమాకి హాజరవక తప్పదు. కనీ ఎప్పుడేనా తన కాట్టో యింట్లో ఏమీ తోచ నప్పుడు అంగటిదాకా వెళ్లి ాస్తూండేవాడు గూడ.

**శెట్టి యథాప్రకారంగా ఉదయం ఆరున్నర**


## రుజువైన పామాలివ్ పద్ధతితో మీ శిరోజాలను సౌందర్యవంతం చేసుకొనండి






### పామాలివ్ పెర్ఫ్యూమ్డ్ కోకొనెట్ హెయిర్ ఆయిల్...

మీ జుత్తును పోషిస్తుంది. నిడువైన, ఒత్తుగావున్న జుత్తు పామాలివ్‌తో సహజంగా అమరుతుంది. మనోహరమైన మూడు సువాసనలతో దొరుకుతుంది — గులాబీ, లవెండర్, మల్లె.




### పామాలివ్ కోకొనెట్ ఆయిలు షాంపూ...

ప్రఖ్యాత పద్ధతితో ప్రశస్తమైన కొబ్బరి నూనెతో ప్రత్యేకంగా తయారు చేసినది. దీనిని ఉప యోగిస్తే జుత్తుకు కొత్త అందం సమకూడుతుంది. పామాలివ్ యొక్క అపారమైన, పరిపోషక సురగ మీ జుత్తును, తలమీది చర్మాన్ని చక్కగా పరిశుభ్రపరుస్తుంది. మీ జుత్తు కుసుమ కోమలంగా ఆరోగ్యంగా పెరుగుతుంది.

**అధునాతన భారతీయనారులు శిరోజసౌందర్యం కోసం పామాలివ్ ఎంచుకొంటారు**

నించి రాత్రి 9 వరకూ విరామం లేకుండా అంగట్లో గడుపుతున్నాడు. పెరిగి పెద్ద వాడైన కొడుకు ఉండి కూడ తనకీ భారం తగ్గ లేదు గదా అని అప్పుడప్పుడూ, లోలోపలే కుమిలి పోతూంటాడు.

ఓరోజు మధ్యాహ్నం రామానందం భార్య త్రిపురసుందరిని చూడటానికి ఆమె స్నేహితు రాలు రమ వాళ్లింటి కొచ్చింది. రమ, త్రిపుర ఒకే తరగతిలో స్కూలుఫైనల్ వరకూ చదువు కున్నారు. రమ భర్త ఆ ఊళ్లోనే హెల్త్ ఆఫీ సరుగా పనిచేస్తున్నాడు.

రమ, త్రిపురసుందరి ఉన్న గదిలోకి అడుగెడు తూనే అక్కడ రామానందం కూడా కూర్చొ నుండటం చూసి సిగ్గుపడి తటాలున వెనక్కొ చ్చెయ్యబోయింది.

కానీ అంతలో "ఫరవాలేదులే రా రమా" అని త్రిపుర, ఆమె చెయ్యి పట్టుకుని లాక్కొచ్చి కుర్చీలో కూర్చోబెట్టింది. రామానందం స్నేహితురా ళ్లిద్దర్నీ ఏకాంతంగా మాట్లాడుకోనివ్వటానికి, ఠల్లగా ప్రక్క గదిలోకి దాటుకున్నాడు.

"సారీ త్రిపురా మీ యిద్దర మధ్యా ఏకాంతాన్ని చెడగొట్టాను. నేను మీ ఆయన ఈ వేళప్పుడు యింట్లో ఉంటారని ఎదురు చూడలేదు. తెలి సుంటే యిక్కడికి రాకపోదును." అంది రమ పెద్ద తప్పు చేసిన దానల్లే బాధపడుతూ.

"ఏం ఫరవాలేదు వూరుకో. మళ్లీ మనం ఎన్నాళ్లకు కలుసుకున్నాం. నిన్ను చూస్తుంటే ఎంత సంతోషంగా ఉందో తెలుసా" అని రమను సమాధాన పరచింది. తరువాత స్నేహితురా ళ్లిద్దరూ చీరెలనించి సినిమాలదాకా అన్నీ పిచ్చా పాటీ మాట్లాడుకున్నారు. ఆఖరికి తమ భర్తలను గురించి ప్రస్తావ వొచ్చింది.

త్రిపుర అడిగింది "మీ ఇంటాయన ప్రతి రోజూ ఆఫీసుకి ఎన్ని గంటలకు వెళ్తాడు" అని.

"ఉదయం తొమ్మిదికల్లా వెళ్లి సాయంత్రం ఐదుకి గానీ రారు. కొన్నిసార్లు ఆఫీసులో పని ఎక్కువగా ఉంటే చాల ఆలశ్యమవుతుంది కూడ. ఆయన టయానికి రాకపోయారనుకో ఇక అప్ప ట్నుంచి ఆయనకోసం కళ్లు కాయలు గాసేలా ఎదురుచూడటంతో సరిపోతుంది నాకు. ఏపనీ చేయటానికి తోచదు. ఆయన మళ్లీ యిల్లు జేరే వరకూ నా మనస్సు మనస్సులో ఉండదనుకో" అని రమ చెబుతూంటే, త్రిపుర ఆ అనుభవాల్ని వింతగా వింటోంది.

"సరేగానీ మీవారికేం ఉద్యోగమే ?" అని రమ ప్రశ్నించింది త్రిపురని.

"ఉద్యోగమా ఊహు ఏమీలేదు. వ్యాపారం" అంది త్రిపుర.

"ఇంటిదగ్గరే చేస్తుంటారా. ఏం వ్యాపారం ?" అని అమాయకంగా మళ్లీ అడిగింది రమ.

"గుడ్డల వ్యాపారం. బజారులో క్లాత్ స్టోర్ లేదూ, అది మాదే. అయితే ఈయన అంతగా అంగటికి వెళ్లరు. అంతా మా మామగారే చూసుకుంటారు." అంది త్రిపుర తేలికగా.

"అయితే ఠెలి కడుగుతాను మీ ఆయన ఎప్పుడూ ఇంట్లో ఉంటే ఆయన కెలా ప్రొద్దు పోతుందే ? విసుగు పుట్టదూ" అనడిగింది ఆశ్చ ర్యంగా రమ.

"ఎందుకూ ?" అర్థంకానట్టు ఎదురు ప్రశ్ని వేసింది త్రిపుర.

"ఏమోనమ్మా మా ఆయనకు ఎప్పుడన్నా ఒక్క సారిగా రెండు రోజులు శెలవు దొరికిందంటే, ఆ రెండోరోజు 'నా కింట్లో ఏమీ తోచడంలేదు. ఆఫీసు కెళ్లినా బాగుంటుంది. నాకు ఏదైనా పని చేస్తుంటేనే ఉత్సాహంగా ఉంటుంది" అని అను కుంటూంటారు. అలాంటిది మీ ఆయనకు ఏపనీ లేకుండా ప్రొద్దెలా బోతుందోనని అడిగాను." అంది రమ. ప్రక్క హాల్లో సోఫాలో కూర్చొ న్న రామానందానికి ఆ మాటలు వినటంతోటే మనస్సు చివుక్కు మన్నది పౌరుషంతో. ఒళ్ళంతా సూదులతో పొడిచినట్లుంది అతనికి తన భార్య స్నేహితురాలు అలా చులకనగా మాట్లాడుతుంటే.

త్రిపురకు ఏం సమాధానం చెప్పటానికి తోచలా. ఆ విషయం మార్చెయ్యాలని ప్రయత్నిం చింది. ఇంతలో రమ లేచి "అప్పుడే నాలుగున్న రయింది. మావారు వచ్చేలోపల కాఫీ, టిఫిను సిద్ధంచేసి తయారుగా ఉండాలి. వస్తానే" అంటూ వెళ్లిపోయింది.

ఆ మరునటిరోజు : సాయంత్రం ఆరుకల్లా ఇంటికే వచ్చేశాడు శెట్టి. వస్తూనే పడకగదిలో కెళ్లి ముసుగుదన్ని పడుకుంటూ భార్యను పిలవ నంపాడు. ముత్యాలు వచ్చాక "నాకేదో ఒళ్లంతా నొప్పిగా ఉంది. ముందు కాస్త కాఫీ తయారు చేసి తీసుకురా. కాస్సేపు విశ్రాంతి తీసుకోవాలి" అన్నాడు నీరసంగా శెట్టి.

"అయ్యో, డాక్టరుని పిలవనంపనా. ఎప్పుడూ లేదే ఎందు కిలా వచ్చింది మీకు" అని కంగారు పడిపోయి అడిగింది ముత్యాలు.

"దీని కెందుకే డాక్టరు. రేపు ఉదయానికి చూసుకోవచ్చులే" అన్నా డతను.

ముత్యాలు కాఫీ తయారుచేసి తీసుకెళ్లి యిచ్చింది భర్తకి. ఇంతలో రేడియో పెట్టుకో టానికి హాల్లోకి వచ్చిన రామానందానికి, పడక గదిలోంచి తన నాన్నగారి మాటలు వినబడు తోంటే ఆశ్చర్యంతో ఆగిపోయాడు—ఇంత త్వరగా ఎందుకు వచ్చేశాడని.

"రాత్రికి సుబ్బరామయ్య అంగటి తాళం చెవి తీసుకొచ్చి యిస్తాడు. రేపు కూడ ఉద యాన్నే వచ్చి అంగడి తెరవటానికి తాళంచెవి తీసుకుపొమ్మని చెప్పు. ఉదయాన్నే సుబ్బరామయ్య వస్తే తాళంచెవి యివ్వు. రేపటికి నాకు ఒంట్లో బాగుంటుందో లేదో" అంటున్నాడు శెట్టి భార్యతో.

"అలాగే మీరేమీ దిగులుపడక పడుకోండి" అని గది లోంచి వచ్చేసింది ముత్యాలు.

మర్నాడు ఉదయం ముత్యాలు తాళంచెవి కోసం వచ్చినసుబ్బరామయ్యతో "అంగడి తెరవటానికితాళం చెవి యిప్పుడే అబ్బాయి తీసుకెళ్లాడు సుబ్బరామ య్యా. ఈపాటికి అంగడి చేరుకోనుంటాడు" అంది.

"అలాగామ్మా, అబ్బాయిగారా" అన్నాడు సుబ్బ రామయ్య ఆశ్చర్యపోతూ.

"ఆఁ. రోజంతా అంగట్లోనే ఉంటాను. మధ్యాహ్నం అన్నం కూడ అక్కడికే పంపించ మన్నాడు" అంది ముత్యాలు.

ప్రక్కన పడకగదిలో మగత నిద్రలో ఈ మాటలన్నీ విన్న శెట్టి ఆశ్చర్యానికి అంతులేదు! ★



"నేనేం పిచ్చివాణ్ణికాదు! ...కలి పురుషుణ్ణీ కాదు: యుద్ధకాలపు బడ్జెట్‌ను 'సంతోషంగా భరిస్తున్న' సామాన్య మానవుడిని !..."